


న్యూస్ బాక్స్

వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన

తాండూర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాదారం సెక్షన్ పరిధి కిష్టంపేట గ్రామంలో వన్యప్రాణుల సంరక్షణ, అడవిలో అగ్ని ప్రమాదాల నివారణపై అటవీ అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ వన్యప్రాణులను వేటాడవద్దని, విద్యుత్ తీగలు అమర్చవద్దని సూచించారు. అటవీ సమీపంలోని పంటచేన్లలో అగ్ని పెట్టరాదని, అడవికి నిప్పంటుకునే ప్రమాదం ఉందన్నారు. వన్యప్రాణులు, అడవుల సంరక్షణ అందరి బాధ్యత అన్నారు. బీట్ అధికారులు భాస్కర్, గోపికృష్ణలు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలి

కోటపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): చలి తీవ్రత దృష్ట్యా గురుకులాలు, కస్తూర్బా, సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు దుప్పట్లు, స్వెట్టర్లు పంపిణీ చేయాలని ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు చలితో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం దుప్పట్లు, స్వెట్టర్లు అందజేయాలన్నారు. యువరాజ్, సంతోష్, నరేందర్, విశ్వనాథ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోనోకార్పస్ మొక్కలతో ముప్పే..



- పుప్పొడితో అలర్జీ, శ్వాసకోశ వ్యాధులు
- రోడ్డు డివైడర్లపై విరివిగా పెంపకం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఊపిరితిత్తులకు ప్రమాదకరమంటున్న వైద్యులు

మంచిర్యాల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పచ్చదనం కోసం పట్టణాల్లోని రోడ్డు డివైడర్ల మధ్య పెంచుతున్న కోనోకార్పస్ మొక్కలు ఆరోగ్యరీత్యా ప్రమాదకరమని వైద్యులు హెచ్చరిస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు కారణమవుతున్న ఈ మొక్కలను తొలగించాలని పర్యావరణ వేత్తలు కోరుతున్నారు. ఏపుగా పెరుగుతున్న ఈ మొక్కలు వాటి పరిసరాల్లో మరే ఇతర మొక్కలను పెరగనివ్వకుండా పర్యావరణానికి హాని కలిగించడమేగాక, మనుషులు, జంతువులకు కూడా హానికరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ చెట్ల మీద పక్షులు వాలడం, గూళ్లు కట్టుకోవడం కూడా చేయవని, నిత్యం జనసంచారం కలిగిన చోట్లలో వాటిని పెంచుతుండటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారుల వెంట, పట్టణాల్లోని రోడ్ల మధ్య ఉన్న డివైడర్లలో కోనోకార్పస్ మొక్కలు విరివిగా దర్శనమిస్తాయి.

మిగతా 7వ పేజీలో

పుప్పొడి రేణువులతో ప్రమాదం

కోనోకార్పస్ మొక్కలు పూతకు వచ్చినప్పుడు వాటి నుంచి వెలువడే పుప్పొడి రేణువులు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని వైద్యులు పేర్కొంటున్నారు. అలర్జీ, శ్వాసకోశ వ్యాధులు, ఆస్తమాతోపాటు లంగ్ క్యాన్సర్‌కు దారి తీసే అవకాశాలు అధికంగా ఉన్నాయని చెబుతున్నారు. దీంతో ఈ మొక్కలను తొలగించాలని గత ప్రభుత్వ హయంలోనే అధికారులు నిర్ణయించినప్పటికీ చర్యలు చేపట్టలేదు. జిల్లా కేంద్రంలోని ఐబీ నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు రోడ్డు డివైర్ లో ఉన్న చెట్లను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఒక దఫా నరికివేసినప్పటికీ, మళ్లీ అవి ఏపుగా పెరిగాయి.



మంచిర్యాల జిల్లా కేంద్రంలో రోడ్డు డివైడర్లలో ఏపుగా పెరిగిన కోనోకార్పస్ మొక్కలు

ఆన్‌లైన్‌లో వ్యవసాయ ఉత్పత్తులు



మామిడి పండ్లను విక్రయిస్తున్న రైతు (ఫైల్)

- వాట్సాప్, ఫేస్‌బుక్‌లో వివరాలు నమోదు
- ఫొటోలు, వీడియో అప్‌లోడ్
- ఫోన్ నంబరు ఆధారంగా విక్రయాలు

7

నడక ఆరోగ్యానికి మంచిదే..

- ఉదయం నడక, రన్నింగ్
- శారీరక దృఢత్వంపై ఆసక్తి చూపుతున్న యువత

6



లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి రవి

చెన్నూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని చెన్నూరు జూనియర్ సివిల్ జడ్జి పర్వతపు రవి పేర్కొన్నారు. శనివారం కోర్టులో అధికారులతో సమావేశం నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ ఈ నెల 14న నిర్వహించే లోక్ అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసుల్లో ఇరుపక్షాల సమ్మతితో పరిష్కారం అవుతాయన్నారు. రాజీ పడడమే రాజమార్గమని పేర్కొన్నారు. భూ సమస్యలు, డ్రంకెన్ డ్రైవ్ కేసులు, సివిల్‌కేసులు, భార్య భర్తల కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి పరిష్కారమన్నారు. లోక్ అదాలత్ విజయవంతం అయ్యేలా అధికారులు, పోలీసులు కృషి చేయాలన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

నిజాయితీగా విధులు నిర్వహించాలి



నియామక పత్రాలు అందిస్తున్న సీపీ శ్రీనివాస్

గర్మిళ్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పోలీసులు నీతి నిజాయితీలతో విధులు నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం కమిషనరేట్ కార్యాలయంలో శిక్షణ పూర్తి చేసుకున్న పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి పోలీసు శాఖకు ఎంపికైన 392 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలను అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లు అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజల రక్షణ, వారి హక్కులకు భంగం కలుగకుండా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర, ఏఆర్ ఏసీపీ సుందర్‌రావు, ఏవో అశోక్‌కుమార్,ఆర్ఐలు దామోదర్,మల్లేశం, వామనమూర్తి, శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, సంధ్య పాల్గొన్నారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను రద్దు చేయాలి



సదస్సులో మాట్లాడుతున్న బత్తుల సిద్దేశ్వర్

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను రద్దు చేయాలని హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్ పేర్కొన్నారు. శనివారం మంచిర్యాలలో నిర్వహించిన బీసీ ఐక్యవేదిక సదస్సులో మాట్లాడారు. జనాభాలో అగ్రవర్ణ ప్రయోజనాల కోసమే ప్రధాని మోదీ ప్రభుత్వం అగ్రవర్ణ రిజర్వేషన్‌లను తీసుకువచ్చిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను రద్దు చేసి బీసీ రిజర్వేషన్‌లను పెంచాలని డిమాండ్ చేశారు. బీసీలు మెజార్టీగా ఉన్న ప్రాంతాల్లో బీసీలు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా గెలుపొందేలా ప్రజలు చైతన్యం కావాలన్నారు. ఆలిండియా ఓబీసీ చైర్మన్ సాయిని నరేందర్, సూర్యారావు, బీసీ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి మనోహర్, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, నాయకులు శ్రీనివాస్, నరెడ్ల శ్రీనివాస్, మల్లయ్య, పాల్గొన్నారు.

కూరగాయల వ్యాపారుల ఆందోళన



కాంటా చౌరస్తా వద్ద ఆందోళన చేస్తున్న కూరగాయల వ్యాపారులు

బెల్లంపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద శనివారం కూరగాయల వ్యాపారులు ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ భవనం, రహదారుల పక్కన కూరగాయలు విక్రయిస్తున్నారన్నారు. కూరగాయల మార్కెట్ భవనంలో మున్సిపల్ అధికారులకు డిపాజిట్‌లు చెల్లించి స్టాళ్లల్లో విక్రయిస్తున్నామని, ప్రతీ నెల అద్దె చెల్లిస్తున్నామన్నారు. రహదారులపై విక్రయించవద్దని, ఎవరైనా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పి ప్రస్తుతం పట్టించుకోవడం లేదన్నారు. పోలీసులు కూరగాయల వ్యాపారులతో మాట్లాడారు. రోడ్ల పక్కన అమ్మేవారిపై చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

కాసిపేట, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర యూటీఎఫ్ మండల కమిటీని శనివారం జిల్లా కార్యదర్శి ఏల్పుల కిరణ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె.రమేష్, ప్రధాన కార్యదర్శిగా రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా సోనేరావు, నవీన, కోశాధికారిగా పద్మ, కార్యదర్శులుగా అన్నపూర్ణ, భాగ్యలక్ష్మీ, కృష్ణ, కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. సులోచన, సునీల్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభానికి అల్లుకున్న తీగల తొలగింపు

ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన



దండేపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతపల్లి-నెల్కివెంకటాపూర్ రహదారిలో పొలాల పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, స్తంభానికి తీగలు అల్లుకున్నాయి. దీంతో గాలి వీచినప్పుడు అంతరాయం ఏర్పడుతుందని రైతులు పేర్కొన్నారు. శుక్రవారం ఆంధ్రజ్యోతి మంచిర్యాల జిల్లా పేజీలో ప్రచురితమైన కథనానికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. శనివారం ఉదయం ట్రాన్స్‌ఫార్మర్, స్తంభానికి అల్లుకున్న తీగలను తొలగించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

ఏపీ జూనియర్ సివిల్ జడ్జిగా జిల్లా వాసి ఎంపిక



షాలినిరెడ్డి

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ జుడిషియల్ పరీక్షల్లో జిల్లాకు చెందిన షాలినిరెడ్డి టాపర్‌గా నిలిచి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. షాలినిరెడ్డి కుటుంబం పల్నాడు జిల్లా నుంచి మంచిర్యాలకు వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. షాలినిరెడ్డి ఎల్ఎల్‌బీ పూర్తి చేసి కొంతకాలం ప్రాక్టీస్ చేశారు. ఆగస్టులో గుంటూరు జిల్లా నల్లపాడులో ప్రిలిమినరీ రాశారు. సెప్టెంబరులో నాగార్జున యూనివర్సిటీలో రాత పరీక్ష, వైవాలో ప్రతిభ కనబర్చి 238.67 మార్కులతో 68.19 శాతం సాధించారు. ఈ నెల 6నఇంటర్వ్యూలో ప్రతిభ చూపారు. ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో మొదటి స్థానం దక్కించుకుని జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. ఆమెకు తల్లిదండ్రులు, బంధువులు అభినందనలు తెలిపారు.

వృత్తి విద్యా కోర్సులతో బంగారు భవిష్యత్తు

కోటపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): వృత్తి విద్యా కోర్సులతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని మోడల్ స్కూల్, కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ అన్నారు. శనివారం పాఠశాల విద్యార్థులను సిటీ ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రియల్ షాపులో పరికరాలపై అవగాహన కల్పించారు. ట్రైనర్లు సంజీవ్, ప్రేమ్‌సాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

గర్మిళ్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, నూతన ఆవిష్కరణలు చేయాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గౌతమినగర్ ట్రినిటీ హైస్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024-25 ప్రారంభోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి హాజరయ్యారు. జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే వైజ్ఞానిక ప్రదర్శనల్లో రాణించాలని, భవిష్యత్‌లో శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు, కలెక్టర్ కుమార్ దీపక్

అనంతరం విద్యార్థులు ఆవిష్కరించిన పలు ఆవిష్కరణలను ఆయన పరిశీలించారు. వాటి పనితీరు, ఉపయోగాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మంచిర్యాల మున్సిపల్‌వైస్ చైర్మన్ సల్ల మహేష్, డీఈవో యాదయ్య, అధికారులు పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి

బెల్లంపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయంలో ఆధునికత, సాంకేతికతపై రైతులు అవగాహన పెంచుకోవాలని డైరెక్టర్ ఐసీఆర్ డాక్టర్ షేక్ ఎస్ మీరా అన్నారు. శని వారం బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో మంచిర్యాల, కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాల రైతులకు జాతీయ పత్తి పరిశోధన సంస్థ నాగ్‌పూర్, వ్యవసాయ సాంకేతిక ప్రయోగ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో కిసాన్ మేళా నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. జాతీయ ఆహార భద్రత మిషన్ కింద ఉత్తమ పద్ధతుల ద్వారా పత్తి ఉత్పాదకత పెంచే అధిక సాంద్రత పద్ధతిలో రైతులు పత్తిని సాగు చేయాలన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. రైతులు వ్యవసాయంలో ఎప్పటికప్పుడు నూతన పద్ధతులు పాటిస్తూ పంటలను సాగు చేస్తే అధిక దిగుబడులతో లాభాలను ఆర్జించవచ్చన్నారు. చీడపీడల నివారణకు రైతులు ముందు జాగ్రత్తలు తీసుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. అనంతరం కేవీకే ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఉత్తమ రైతులను శాస్త్రవేత్తలు సన్మానించారు. కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ కోట శివకృష్ణ, పత్తి ప్రధాన శాస్త్రవేత్త వీరన్న, అగ్రికల్చర్ ప్రొఫెసర్ మధుబాబు, ప్రధాన శాస్త్రవేత్త సునీల్ మహాజన్, శ్రీధర్ సిద్ధి, వెంకట్‌రామ్, జిల్లా వ్యవసాయాధికారి కల్పన, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డైరెక్టర్ ఐసీఆర్ డాక్టర్ షేక్ ఎస్ మీరా

అర్హులైన ప్రతి ఒక్కరికీ పరిహారం అందజేత

కలెక్టర్ కుమార్‌దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి):జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల-వరంగల్-ఖమ్మం, విజయవాడ జాతీయ రహదారి 163జీ నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతీ ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో బాధితుల కోల్పోయిన వివరాలను ఆర్డీవో శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జీ 334 కిలో మీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించామన్నారు. ఆర్బిట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు,బ్యాంకుపాస్ పుస్తకాలతో సంప్రదించాలని, రికార్డులు పరిశీలించి పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా చెన్నూరు ఎమ్మెల్యే జన్మదినం

మందమర్రిటౌన్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పుట్టిన రోజు వేడుకలను శనివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మనోవికాస్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు కేక్ కట్ చేశారు. విద్యార్థులకు పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. నోముల ఉపేందర్ గౌడ్, సొత్కు సుదర్శన్, సంతోష్, రజనీ, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పుట్టిన రోజును అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు బండి సదానందం యాదవ్ నిర్వహించారు. మున్సిపల్ కార్మికులకు సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ చేతుల మీదుగా దుస్తులను అందజేశారు. ఇబ్రహీం, రాజన్న, పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. నరేష్,గుడ్ల రమేష్, వెంకటేశం ఉన్నారు.



మందమర్రిలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు

చెన్నూరు, (ఆంధ్రజ్యోతి): చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలను నిర్వహించారు. జగన్నాథ ఆలయం, నాగాపూర్ హన్మాన్ ఆలయంలో అర్చనలు చేయించారు. అనంతరం ఐబీ దర్గా వద్ద, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేశారు. సత్యసాయి అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో అన్నదానం, పేదలకు రగ్గులు పంపిణీ చేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి పాల్గొన్నారు.

బెల్లంపల్లి, (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలో తెలంగాణ మాలమహానాడు నాయకులు నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. జాతీయ కార్యదర్శి కాసర్ల యాదగిరి, నాయకులు సబ్బని రాజనర్సు మనోహర్, పాల్గొన్నారు.

భీమారం, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా చేకుర్తి సత్యనారాయణరెడ్డి కేక్ కట్ చేసి బాణసంచా పేల్చారు. పోడేటి రవి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేసి స్వీట్లు, అరటిపండ్లు అందజేశారు.



పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న సీఐ, ఎస్ఐ

జైపూర్, (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలను మండల కేంద్రంలో నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పండ్లు, స్వీట్లు అందజేశారు.

మందమర్రిరూరల్, (ఆంధ్రజ్యోతి): చెన్నూరు ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. సండ్రన్‌పల్లి రైతు వేదిక వద్ద రాంచందర్, కొమురయ్యలు కేక్ కట్ చేశారు.

కోటపల్లి, (ఆంధ్రజ్యోతి): ఆల్గామలో మాజీ సర్పంచు కుమ్మరి సంతోష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఆలూరి సంపత్, మేసె సమ్మయ్యల ఆధ్వర్యంలో ఆసు పత్రిలో పండ్లు పంపిణీ చేశారు.

అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధికి సమష్టి కృషి



కళాకారులతో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు, కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా సమిష్టి కృషి చేస్తున్నామని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా శనివారం కాలేజీ రోడ్డులో గల పద్మనాయక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఏడాది కాలంలో రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసే విధంగా ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. వైద్యం, విద్య రంగాల్లో జిల్లాను ముందంజలో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు మాట్లాడుతూ విద్య వైద్య రంగాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామన్నారు. మంచిర్యాల పట్టణంలో వరద ముంపు ప్రాంత ప్రజల సంరక్షణకు రూ. 260 కోట్లతో కరకట్ట నిర్మాణంలో భాగంగా టెండరు ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తున్నామన్నారు. క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యాపారుల సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. గుడిపేటలో మోడల్ ప్రాజెక్టు కింద ఫిష్‌పాండ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశామన్నారు. త్వరలో మంచిర్యాల మున్సిపాలిటీని గ్రేడ్ 1 మున్సిపల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. హైద్రాబాద్‌నుంచి ప్రొఫెసర్ అలేఖ్య పుంజాల కళాబృందం, జిల్లా తెలంగాణ సంస్కృతి సారధి కళాకారులు ఆలపించిన గీతాలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

జన్నారం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) :అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం జన్నారంలో 11 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అనంతరం మహమ్మదాబాద్, చింతగూడ, కిష్టాపూర్, జన్నారం, మురిమడుగు, కలమడుగు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, ఎంపీడీవో శశికళ, ఎంపీవో జలంధర్, ఏపీఎం బుచ్చన్న, సింగిల్ విండో చైర్మన్‌లు, రాజన్న, రవి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో చుక్కల జింక మృతి

జన్నారం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జన్నారం ఫారెస్టు డివిజన్ కేంద్రంలోని జింకల పార్కులో శనివారం చుక్కల జింక అనారోగ్యంతో మృతి చెందిందని ఇన్‌ఛార్జీ రేంజ్ ఆఫీసర్ సుష్మారావు తెలిపారు. వాతావరణంలో మార్పుల వల్ల అనారోగ్యానికి గురై మృతి చెందిందన్నారు. వెటర్నరీ డాక్టర్ శ్రీకాంత్ పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఖననం చేశామని తెలిపారు. కొందరు వాట్సాప్ గ్రూపుల్లో మూడు రోజుల క్రితం జింక మృతి చెందిందని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఇది సరైంది కాదన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

నెన్నెల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దీక్షితులు అన్నారు. నెన్నెలలో శనివారం బూత్ కమిటీ అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో విఫలమైన తీరును ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై ప్రచారం చేపట్టాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు శైలెందర్‌సింగ్, ఉపాధ్యక్షుడు అంగలి శేఖర్, నాయకులు గడ్డం శ్రీనివాస్‌గౌడ్, కోట వంశీ, అద్దరపల్లి సతీష్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

దండేపల్లి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని మండల అడహక్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చుంచు మల్లేష్, పర్శనేని నగేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట సమగ్రశిక్ష ఉద్యోగులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి పట్టించుకోవడం లేదన్నారు. గరిగె నర్సయ్య, ఇప్ప సురేందర్, ఉగ్గే రమేష్, పెంట శ్రావణ్, పాల్గొన్నారు.

పాఠశాలల బంద్ విజయవంతం

బెల్లంపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : బెల్లంపల్లిలో ప్రభుత్వ పాఠశాలల బంద్ శనివారం విజయవంతమైందని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు దాగం శ్రీకాంత్ తెలిపారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ గురుకులాల్లో, హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాంచరణ్, సాయి,ఆసీస్,రవి, విజయ్,రవిజేత తదితరులు పాల్గొన్నారు.

జన్నారం, (ఆంధ్రజ్యోతి) : జన్నారం మండలంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతమైందని నాయకులు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న ఫుడ్ పాయిజన్‌లను నిరసిస్తూ బంద్ చేపట్టామన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు.

చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

హాజీపూర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని లక్షెట్టిపేట సివిల్ కోర్టు జడ్జి మహమ్మద్ అసదుల్లా షరీఫ్ అన్నారు. శనివారం రాపెల్లి గ్రామంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడారు. కోర్టు విధి విధానాల గురించి తెలియాలంటే చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. తహసీల్దార్ శ్రీనివాసరావుదేశ్‌పాండే, ఎస్‌ఐ సురేష్, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

తాండూర్, (ఆంధ్రజ్యోతి): కిష్టంపేట ఎస్సీ కాలనీలో తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్ సివిల్ రైట్స్‌డేను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలోని పౌరులందరు తమహక్కులను పొందాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సీఐ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

భీమిని, (ఆంధ్రజ్యోతి): చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేష్ అన్నారు. శనివారం కేస్లాపూర్ గ్రామ పరిధిలో కొత్తగూడలో సివిల్ రైట్స్ డే నిర్వహించి మాట్లాడారు. వారు మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్షలపై అవగాహన కల్పించారు. మాజీ వైస్ ఎంపీపీ చిలుముల మధు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రైతు సదస్సును వీక్షించిన రైతులు

మందమర్రిరూరల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : సండ్రోన్‌పల్లి రైతువేదికలో శనివారం మహబూబ్‌నగర్‌లో జరిగిన రైతు సదస్సును వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మండల రైతులు వీక్షించారు. ఏవో కిరణ్మయి, ఏఈవోలు ముత్యం తిరుపతి, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

వేమనపల్లి, (ఆంధ్రజ్యోతి) : వేమనపల్లిలోని రైతు వేదికలో శనివారం రైతు పండగ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులు వీక్షించారు. రైతుల కోసం చేసిన సంక్షేమ కార్యక్రమాలను సీఎం వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నడక ఆరోగ్యానికి మంచిదే..



- ఉదయం నడక, రన్నింగ్
- శారీరక ధృడత్వంపై ఆసక్తి చూపుతున్న యువత

జన్నారం/కౌటాల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : నడక ఆరోగ్యానికి బాట వేస్తుంది. ఉల్లాసం.. ఉత్సాహాన్ని నింపుతుంది. రోజు ఉదయం వ్యాయామానికి నడకే మార్గంగా చెప్పుకోవచ్చు. రోజు అరగంట నుంచి గంటవరకు నడిస్తే ఆరోగ్యంగా ఉంటారు. ఆహ్లాదాన్ని అందించే చల్లని వాతావరణంలో జాగింగ్, పది నిమిషాలు వామప్ చేస్తే నరాలు, కండరాల్లో సునాయాసంగా కదిలిక వస్తుంది. క్యాన్సర్, మధుమేహం, గుండెజబ్బులు, మానసిక ఒత్తిడి, స్థూలకాయం, రక్తపోటు, కొవ్వు తగ్గించి జీవిత కాలాన్ని పెంచుతుంది. నడకతో శరీరంలోని కండరాలు బలంగా తయారు కావడంతో పాటు రక్త ప్రసరణ అభివృద్ధి చెందుతుంది. గుండెపోటు ప్రమాదాన్ని 80శాతం, పక్షవాతం సంభవించే అవకాశాలను సుమారు 40శాతం తగ్గిస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచుతుంది. నిద్రలేమితో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. మహిళల్లో 70శాతం డిప్రెషన్ తొలగుతుంది. బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా చేస్తుంది. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వాంకింగ్‌తోపాటు పౌష్టిక ఆహారం తీసుకోవడం ఎంతో మంచిది. ప్రస్తుత పరిస్థితుల్లో నడకతోపాటు డైటింగ్ కూడా పాటిస్తున్నారు. నడకతో అన్నివిధాల మేలు జరుగుతున్నప్పటికీ కొన్నినియమాలు తప్పకుండా పాటించాలి.

ఆరోగ్యంపై ఆసక్తి

నేటి ఉరుకుల పరుగుల ప్రయాణంలో సరైన పోషకాహారం తినకపోవడం వల్ల రోగాల బారిన పడుతున్నారు. రోగాల బారి నుంచి బయట పడాలంటే ప్రజలు ఆరోగ్యంపై ఆసక్తి చూపుతున్నారు. దీనికి అనుగుణంగా జీవన ప్రమాణాల్లో మార్పు తెచ్చుకునేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. రోజు 2 నుంచి 5 కిలో మీటర్ల దూరం నడవడంతో పాటు ఉదయాన్నే యోగా, ధ్యానం చేయడం, మొలకెత్తిన విత్తనాలతో పాటు కూర గాయలు, సేంద్రియ పద్ధతితో పండించిన ఆహారం తీసుకుంటున్నారు.

ఓపెన్ జిమ్ లేక ఇబ్బందులు

మండల, గ్రామస్థాయిల్లో ఓపెన్ జిమ్‌లు లేకపోవడంతో యువత, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తే యువతకు ఉపయోగకరంగా ఉంటుంది. ధర్మారం రోడ్డు, ఇందన్‌పల్లి రోడ్డు, కాలేజీ మైదానాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తే యువతకు ఉపయోగకరంగా ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

వాకింగ్ షూ..

నడక కోసం పాదాలకు సరిడే షూ వేసుకోవాలి. బిగుతుగా కానీ వదులుగా కాని ఉన్న షూను ఉపయోగించడం మంచిది కాదు. తేలికగా ఉన్న షూ వాడాలి. నడక సమయంలో మడమ కదిలికను తగినట్లుగా ఉండాలి. బిగుసుగా ఉండవద్దు.

వేసుకోవాల్సిన దుస్తులు..

నడిచే సమయంలో శరీరానికి అతికినట్లు ఉండే దుస్తులు మాత్రమే ధరించాలి. వదులుగా ఉండే దుస్తులు ధరించవచ్చు. వేసవిలో కాటన్, చలికాంలో స్వెటర్‌లు, మఫ్లర్ వాడాలి.



నడక సాగాలంటే

నడక జతగా కానీ, ఎక్కువ మందితో కలిసి కబుర్లతో సాగించడం ఉత్సాహంగా ఉంటుంది. కొంతమంది నడక సమయంలో ముందకు వంగి నడుస్తుంటారు. అది సరైంది కాదు. నిటారుగా తలపైకి ఎత్తుకొని నడవడంతో శరీర నొప్పులు కనిపించవు. వేగంగా నడవాలని పెద్దపెద్ద అంగలు వేస్తూ ముందుకు నడుస్తుంటారు. అది సరైంది కాదు. నడుస్తున్న క్రమంలోనే వేగం పెంచాలి. దూరంగా అడుగులు వేయవద్దు.

పులి కదిలికలపై అప్రమత్తంగా ఉండాలి

కెరమెరి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): పులి కదిలికలపై అప్రమత్తంగా ఉండాలని ఎఫ్ఆర్వో మజారుద్దీన్ అన్నారు. శనివారం ఆయన సాంగ్వీగ్రామంలో గ్రామస్థులకు అవగాహన కల్పించారు. పులి కదిలికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రస్తుతం పత్తి ఏరివేత సీజన్ కావడంతో పంట చేనులకు గుంపులుగా వెళ్లాలన్నారు. ఆయన వెంట అటవీ సిబ్బంది ఉన్నారు.

కౌటాల: రెండురోజులుగా పులి దాడి చేస్తుండడంతో శనివారం ఎఫ్ఎస్‌వో తులసీదాస్, ఎఫ్‌బీవో శ్రీదేవి కన్కి, కన్నెపల్లి, బోదంపల్లి గ్రామాల్లోని రైతులు, ప్రజలకు అవగాహన కల్పించారు. రైతులు, కూలీలు పత్తితీయడానికి వెళ్లినప్పుడు ముందుగా చప్పుడు చేయాలని, గుంపులుగా వెళ్లాలన్నారు. ఉదయం, సాయంత్రం ఎట్టిపరిస్థితుల్లో అడవిలోకి వెళ్లరాదన్నారు.

గుండెపోటుతో ఎంపీడీవో మృతి



రామేశ్వర్(ఫైల్)

లింగాపూర్, నవంబర్ 12 (ఆంధ్ర జ్యోతి): లింగాపూర్ ఎంపీడీవో రామేశ్వర్ రావు శనివారం ఉదయం తెల్లవారు జామున గుండె పోటుతో మృతిచెందారు. శనివారం ఉదయం4గంటల ప్రాంతంలో గుండెనొప్పిగా ఉందని కుటుంబ సభ్యులకు చెప్పాడు. వారు ఆసుపత్రిలో చేర్పించే ఏర్పాట్లు చేస్తుండే లోపే ఆయన మృతిచెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

విద్యార్థులకు మోడల్ పేపర్ల పంపిణీ

ఆసిఫాబాద్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ పట్టణంలోని ఉర్దూ మీడియం ఉన్నతపాఠశాలలో శనివారం ప్రదానోపాధ్యాయుడు నిజామోద్దీన్ ఆధ్వర్యంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు మహమ్మద్ అశ్రఫ్ 10వ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్లు పంపిణీ చేశారు.

పత్తి వాహనం బోల్తా

జైనూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిషన్‌నాయక్ తండాకి చెందిన గిరిజన రైతు పత్తివాహనం శనివారం తాడిగూడ ఘాట్‌లో బోల్తా పడింది. గ్రామానికి చెందిన గిరిజన రైతు జాదవ్ కనిరాం పత్తిని కెరమెరిలో అమ్మడానికి తీసుకెళ్తుండగా వాహనం బోల్తాపడింది. ఈ ప్రాంతంలో రోడ్డు బాగుచేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి తాడిగూడ ఘాట్ రోడ్డుకు మరమ్మతు చేమయాలని బాధితరైతు, ప్రజలు కోరుతున్నారు.

లక్ష్మి కుటుంబానికి చెక్ అందజేత



చెక్‌ను అందజేస్తున్న జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్‌కుమార్ టిబ్రేవాల్

కాగజ్‌నగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పులిదాడిలో గన్నారానికి చెందిన లక్ష్మి శుక్రవారం మృతిచెందగా ప్రభుత్వం నుంచి విడుదలైన రూ.10లక్షల చెక్‌ను శనివారం జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్‌కుమార్ టిబ్రేవాల్ ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులిదాడిలో మహిళ మృతిచెందడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో మాజీజడ్పీటీసీ సభ్యుడు పాల్వాయి సుధాకర్ రావు, నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై కళాజాతా

వాంకిడి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమపథకాలపై శనివారం మండలంలోని వాంకిడి, బెండార, ఖమాన గ్రామాల్లో కళాజాతా ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ రియాజ్‌అలీ, ఏఎస్సై పోశెట్టి, గిర్దావర్ మజీద్, కార్యదర్శి శివకుమార్, కళాకారులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

అడవులను రక్షించుకుని భావితరాలను కాపాడుకుందాం: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): అడవులను రక్షించుకొని భావితరాలకు కాపాడుకుందామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి అటవీరక్షణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అడవుల సంరక్షణను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకోవాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అడవులను రక్షించాలని అన్నారు. స్మగ్లింగ్‌ను అరికట్టాలన్నారు. విద్యుత్‌తీగలను అమర్చి వన్యప్రాణులకు హాని కలిగించే వారిపట్ల కఠినచర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పులులు సంచరిస్తున్నందున జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రజలు వాటిబారిన పడకుండా అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా అటవీ అధికారి నీరజ్‌కుమార్, ఏఎస్పీ ప్రభాకర్ రావు, ఆర్డీవో లోకేశ్వర్ రావు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

నిబంధనలకు లోబడి లేఅవుట్ అనుమతులు

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోనిబంధనలకు లోబడి లేఅవుట్ అనుమతులు జారీచేయాలని అదనపుకలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని లేఅవుట్‌లను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో లేఅవుట్‌ల కొరకు అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల మేరకు అనుమతులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములను కాపాడేందుకు అధికారులు సమన్వయంతో కృషిచేయాలన్నారు. ఆయనవెంట పంచాయతీరాజ్ ఈఈ ప్రభాకర్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



ఆసిఫాబాద్‌లో లేఅవుట్ పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి



ఉద్యోగులకు అందుబాటులో సింగరేణి సమాచారం

- సింగరేణి సోషల్ మీడియా

క్యూఆర్ కోడ్ విడుదల చేసిన సీఎండీ బలరాం

మందమర్రిటౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని ఆరు జిల్లాల్లో విస్తరించిఉన్న సింగరేణికి సంబంధించిన సమగ్రసమాచారం ఇకనుంచి ఉద్యోగులకు అందుబాటులో ఉంటుందని సింగరేణి సీఎండీ బలరాం తెలిపారు. శనివారం సింగరేణి సోషల్‌మీడియా క్యూఆర్ కోడ్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ సింగరేణిసంస్థ సాధిస్తున్న ప్రగతి, కార్మికుల సంక్షేమం ఎప్పటికప్పుడు కార్మిక, కార్మికేతర కుటుంబాలకు అందుబాటులో ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకుంటే పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. వీటితోపాటు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ లింక్డ్‌ఇన్‌లో సింగరేణి సమాచారాన్ని పూర్తిగా తెలుసుకునే అవకాశాలుంటాయన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రాజక్టు అండ్ ప్లానింగ్ వెంకటేశ్వర్‌రెడ్డి, సింగరేణి చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ సుభాని తదితరులు పాల్గొన్నారు.



క్యూఆర్ కోడ్‌ను విడుదల చేస్తున్న సీఎండీ బలరాం

గోలేటి ఓపెన్ కాస్టును త్వరగా ప్రారంభించాలి

- ఎమ్మెల్యే కోవ లక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

రెబ్బెన, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి ఏరియాలో గోలేటి ఓపెన్‌కాస్టును వెంటనే ప్రారంభించేలా చూడాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. శనివారం గోలేటిలో జీఎం కార్యాలయంలో ఆమె మాట్లాడారు. ఓపెన్‌కాస్టు పనులను పెండింగ్‌లో ఉండకుండా చూడాలన్నారు. అటవీశాఖ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తామన్నారు. జీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ గోలేటి ఓపెన్‌కాస్టుకు ఫారెస్టు భూమి క్లియరెన్స్ కావటం లేదన్నారు. గోలేటిఓపెన్‌కాస్టు ప్రారంభమైతే ఈప్రాంత వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం రాజమల్లు, ఏరియాసెక్యూరిటీ అధికారి ఉమాకాంత్, పర్సనల్‌మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఏఐటీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు మొగిలి, మాజీ సర్పంచి సుమలత, ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, రాజేష్, కిరణ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

సంస్థ అభివృద్ధికి ఉద్యోగుల సేవలు అభినందనీయం

మందమర్రిటౌన్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): సంస్థ అబివృద్ధిలో ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగుల సేవలు అభినందనీయమని మందమర్రి జీఎం దేవేందర్ పేర్కొన్నారు. డిప్యూటీసూపరింటెండెంట్ సాంబశివరెడ్డి, పర్చేస్ డిపార్టుమెంట్ ఆఫీస్ సూపరిటెండెంట్ దామోదర్‌లు ఉద్యోగవిరమణ పొందగా శనివారం జీఎం కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించారు. జీఎం మాట్లా డుతూ సంస్థ అభివృద్ధికి వీరు అందించిన సేవలు మరువలేనివన్నారు. అనంతరం సన్మానపత్రాలను అందజేశారు.

రిటైర్డ్ కార్మికులకు ఘనమైన వీడ్కోలు

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని పలు గనులు, విభాగాలలో పనిచేస్తూ రిటైర్ అయిన ఉద్యోగులకు అధికారులు, సహచర ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు. రిటైర్ అయినరోజునే టర్మినల్ బెనిఫిట్స్‌ను అందించాలనే కంపెనీ లక్ష్యానికి అనుగుణంగా గ్రాట్యుటీ, ఎఫ్‌బీఐఎస్, పెన్షన్ వివరాలు అందజేశారు.

సింగరేణిలో ప్రజాపాలన సంబరాలపై ఐఎన్‌టీయూసీ ఫోకస్

మందమర్రిటౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి డిసెంబరు 9కి సంవత్సరం అవుతున్న సందర్భంగా సింగరేణిలో ప్రజాపాలన సంబరాలు నిర్వహంచడానికి ఐఎన్‌టీయూసీ యూనియన్ ఫోకస్ పెట్టింది. ఇప్పటికే సంబరాలను జిల్లాలవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్నారు. సాంస్కృతిక సారధి కళాకారుల చేత ప్రభుత్వ సంక్షేమపథకాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఇదేస్థాయిలో సింగరేణిలో కూడా సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు ఐఎన్‌టీయూసీ ఏరాట్లు చేస్తోంది.

కోనోకార్పస్ మొక్కలతో ముప్పే..

5వ పేజీ తరువాయి

భూగర్భ జలాలపైనా ప్రభావం

కోనోకార్పస్ మొక్కలు ప్రత్యక్షంగా మానవుల ఆరో గ్యంపై ప్రభావం చూపడమేగాకుండా పరోక్షంగా భూగర్భ జలాలపైనా ప్రభావం చూపుతాయని నిపుణులు హెచ్చరి స్తున్నారు. కోనోకార్పస్ మొక్క వేర్లు కిలోమీటర్ల మేర భూమి లోతుల్లోకి పాతుకుపోయి నీటిని అధికంగా వినియోగిస్తాయి. ఈ మొక్కలు అధికంగా ఉండే సమీప ప్రాంతాల్లో బోర్లలో నీరు లోతుల్లోకి వెళ తుందనే అభిప్రాయాలు ఉన్నాయి. తద్వారా భూగర్భ జలాలు అడుగంటు తాయి. కోనోకార్పస్ మొక్కలకు బదులుగా ఇతర మొక్కలను నాటాలని సూచించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పర్యావరణానికి హాని కలిగించే మొక్కల నుంచి ప్రజలకు, జంతువులకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం

డా.కుమారస్వామి, మెడిలైఫ్ ఆస్పత్రి ఛాతి వైద్య నిపుణులు



కోనోకార్పస్ మొక్కల కారణంగా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఆకుల నుంచి వెలువడే పరాగ రేణువులతో ప్రమాదకర అలర్జీ వస్తుంది. ఆస్తమా అధికం అవుతుంది. ఊపిరితిత్తుల వ్యాధులు తలెత్తు తాయి. కళ్ల కలక, దద్దుర్లు, వాపులు సంభవిస్తాయి. టీబీ రోగులకు అత్యంత ప్రమాదకరం. కోనోకార్పస్ మొక్కల వేరు నుంచి మొదలుకొని కాండం, ఆకుల వరకు కూడా మానవాళికి ప్రమాదమే.

విషపు మొక్కలను తొలగించాలి

గుండేటి యోగేశ్వర్, పర్యావరణ వేత్త



మానవాళికి విషమంగా తయారైన కోనోకార్పస్ మొక్కలను అధికారులు తొలగించాలి. వీటి ఆకులను పశువులు కూడా తినవు. ప్రధాన రహదారుల మధ్య డివైడర్లలో ఎక్కడ చూసినా కోనోకార్పస్ మొక్కలే దర్శనమిస్తున్నాయి. నిత్యం ప్రజలు సంచరించే ప్రదేశాల్లో నాటడం వల్ల ప్రమాదం పొంచి ఉంది.

తెలంగాణ యూత్ డే పోస్టర్ల విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న విద్యార్థి జన సమితి నాయకులు

గర్మిళ్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఈ నెల 3న నిర్వహించే తెలంగాణ యూత్ డే సదస్సు పోస్టర్లను మంచిర్యాలలో శనివారం తెలంగాణ విద్యార్థి జన సమితి నాయకులు విడుదల చేశారు. మలిదశ తెలంగాణ అమరుడు శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా సదస్సు జరుగుతుందన్నారు. నాయకులు, విద్యార్థులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, సమ్మయ్య, శ్రీధర్, శ్రీజ, రమ్య, పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో
వ్యవసాయ ఉత్పత్తులు

- వాట్సాప్, ఫేస్‌బుక్‌లో వివరాలు నమోదు
- ఫొటోలు, వీడియో అప్‌లోడ్
- ఫోన్ నంబరు ఆధారంగా విక్రయాలు



ప్రస్తుతం ఏ వస్తువు కావాలన్నా ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తున్నారు. తినే ఆహారం నుంచి మొదలు ఎలక్ట్రానిక్స్, దుస్తులు, ఇంటి అలంకరణ సామగ్రి ఇలా ప్రతీ వస్తువు ఆర్డర్ చేస్తున్నారు. నేరుగా ఇంటికే రావడంతో క్రమంగా ఆన్‌లైన్ కొనుగోలు పెరిగి పోయింది. ఈ క్రమంలో కొందరు యువ రైతులు తాము పండించిన పంటలను ఆన్‌లైన్‌లో విక్రయాలు చేపడుతున్నారు. పంట దిగుబడి ఆన్‌లైన్ అమ్మకాలపై ఆదివారం ప్రత్యేకం...

బెల్లంపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : చేతికి అందిన పంట దిగుబడి విక్రయించేం దుకు రైతులు నానా ఇబ్బందులు పడుతారు. మార్కెట్‌కు తరలించడం లేదా దళారులకు విక్రయిస్తారు. అయితే అందుకు భిన్నంగా కొందరు రైతులు ఆన్‌లైన్‌లో తమ పంటల దిగుబడి వివరాలు పెట్టి విక్రయాలు చేపడుతున్నారు. నేరుగా కస్టమర్లకు విక్రయిస్తుండడంతో పేరుతోపాటు లాభాలు వస్తున్నాయి.

సోషల్ మీడియా వేదికగా అమ్మకాలు

రైతులు తాము పండించిన పంటను సోషల్ మీడియాను వేదికగా చేసుకుని నేరుగా విక్రయిస్తున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో తాము పండించిన పంటల ఫొటోలు షేర్ చేస్తున్నారు. మామిడి, డ్రాగన్ ఫ్రూట్, బియ్యం తదితర పంటలకు సంబంధించిన ఫొటోలను షేర్ చేస్తూ వారి నెంబర్లు పెడుతున్నారు. సేంద్రియ ఎరువులతోనే పండ్లు, కూరగాయలు సాగు చేస్తున్నామని, అందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను వాట్సాప్ గ్రూపుల్లో, ఫేస్‌బుక్‌లో పోస్టు చేస్తున్నారు. వీటిని చూసిన వారు ఫోన్ చేసి ఆర్డర్లు ఇస్తున్నారు. దీంతో రైతులు వారు ఉన్న ప్రాంతానికి చేర వేస్తున్నారు.



ఆన్‌లైన్‌లో ఫేస్‌బుక్ పేజీ...

అధిక లాభాలు వస్తున్నాయి

శరత్, రైతు, నందులపల్లి



మామిడి, కూరగాయలు, ఇతర పంటలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను 'మన వ్యవసాయం మన పంటలు' అనే ఫేస్‌బుక్ పేజీలో పోస్టు చేస్తున్నా. నాకు 1.50 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేసి ఆర్డర్లు ఇస్తున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు హైద్రాబాద్, ఆంధ్రప్రదేశ్‌లకు కార్గో ద్వారా పంపిస్తున్నా. విదేశాల నుంచి కూడా ఆర్డర్లు వస్తుండడంతో కొరియర్ ద్వారా పార్శిల్ పంపిస్తున్నాను.

దళారులకు విక్రయిస్తే లాభం రావడం లేదు

రాజ్‌కుమార్, మామిడిగట్టు



దళారులకు, రైసు మిల్లర్లకు అమ్మితే లాభం రావడం లేదని ఆలోచించాను. ధాన్యాన్ని మిల్లులో పట్టించి బియ్యం నిల్వ చేశాను. రైసుమిల్లు యజమాని ధర తక్కువ ఇస్తాననడంతో అమ్మ లేదు. ప్రస్తుతం సోషల్ మీడి యాను ప్రజలు ఎక్కువగా వాడు తుండడంతో బియ్యంకు సంబంధించిన ఫొటోలను వివిధ వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేసి బియ్యం కావాలనుకునేవారు సంప్రదించాలని ఫోన్ నంబరు పోస్టు చేశాను. సంప్రదించిన వారికి విక్రయించడంతో లాభం వచ్చింది.

వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి విక్రయిస్తున్నాను

చొప్పదండి స్వామి, లంబాడితండా



డ్రాగన్ ఫ్రూట్, జామ, ములక్కాయ, తదితర పంటలను సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్నా. దిగుబడి వచ్చిన సమయంలో ఎక్కడకు వెళ్లినా తక్కువ ధరకు ఇవ్వమని అడిగారు. ఇలా విక్రయిస్తే నష్టపోతానని ఆలోచించి వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేశాను. అది చూసి ఫోన్ చేసి ఆర్డర్లు ఇస్తున్నారు. దళారులకు, మార్కెట్‌లో అమ్మే బదులు నేరుగా విక్రయిస్తుంటే మంచి లాభాలు వస్తున్నాయి. ఒకరి నుంచి ఒకరికి తెలియడంతో ఆర్డర్లు బాగా వస్తున్నాయి.



ఆర్టీసీ కార్గో ద్వారా వివిధ ప్రాంతాలకు తరలిస్తున్న రైతు

న్యూస్ బాక్స్

ఆర్థికసాయం అందజేత

దండేపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మామిడిపల్లి గ్రామానికి చెందిన జిల్లాపెల్లి బొందమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో వినయ్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో శనివారం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. గడ్డం త్రిమూర్తి, ఎల్తైపు శ్రీనివాస్, గడ్డం రాంచందర్, పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం ఆధ్వర్యంలో...

మందమర్రిరూరల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పొన్నారం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఈద లింగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంటి వద్ద ఉంటున్నాడు. శనివారం ఫీల్డ్ అసిస్టెంట్‌లు పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. రాజేందర్, భుక్య భూమా, సత్యం, రవి పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్‌కు ఆర్థిక సహాయం

జన్నారం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కామన్‌పల్లికి చెందిన ఆటో డ్రైవర్ కామెర దుర్గయ్యకు శనివారం కవ్వాల ఆటో యూనియన్ నాయకులు రూ.10 వేల ఆర్థిక సహాయం, సరుకులు అందజేశారు. ప్రెసిడెంట్ నర్సయ్య మాట్లాడుతూ నిరుపేద కుటుంబం కావడంతో దుర్గయ్యకు సహాయం చేసినట్లు తెలిపారు. ఆటో కార్మికులు పాల్గొన్నారు.

అమృత కలశం అందజేత

దండేపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన నిరుపేద వృద్ధురాలైన సింగం రాజవ్వకు సత్యసాయిభజన మండలి ఆధ్వర్యంలో శనివారం అమృత కలశం అందజేశారు. పసుపునూటి సాయిరాం కుమారై సాహిత్య వర్ధంతి సందర్భంగా రాజవ్వకు 2 నెలల సరిపడ సరుకులను అందజేశారు. రాపర్తి రాజన్న, పసుపునూటి సాయిరాం, తాళ్ళ కుమారస్వామిగౌడ్, సురేష్, ప్రేమ్‌సాగర్, పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా చెక్కు...

దండేపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన బంగారు మల్లవ్వ కుటుంబ సభ్యులకు రూ. 2లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు శనివారం అందజేశారు. మే నెలలో ఉపాధిహామీ పనికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు ఆటో ట్రాలీ కాలువలో పడింది. అందులో ప్రయాణిస్తున్న మల్లవ్వ చికిత్స పొందుతూ మృతి చెందింది. విషయాన్ని ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రూ.2లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును మంజూరు చేయించారు. కార్యక్రమంలో కోట్నాక తిరుపతి, ప్రేమ్ చందు, గడ్డం త్రిమూర్తి, శ్రీనివాస్, ముత్యాల శ్రీనివాస్, అక్కల వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

మందమర్రిరూరల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): హైద్రాబాద్‌లో ఆదివారం జరిగే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని మండల మాల సంఘం అధ్యక్షుడు ఈద లింగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు, సింగరేణి కార్మికులు, మేధావులు, మాలలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

నియామకం

జైపూర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): బీసీ కమిటీ మండల కన్వీనర్‌గా వేముల మల్లేష్‌ను నియమించినట్లు బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి మనోహర్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన బీసీ ఐక్యవేదిక సమావేశంలో మల్లేష్‌ను నియమిస్తూ రాష్ట్ర నాయకులు సూర్యారావు, నరేందర్, సిద్దేశ్వర్‌లు నియామకపత్రం అందించారు. బీసీ హక్కుల సాధన కోసం కృషి చేస్తానని తెలిపారు.

క్రీడలతో శారీరక, మానసిక వికాసం



రెబ్బనపల్లిలో రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలో టాస్ వేస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

దండేపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసం కలుగుతుందని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. రెబ్బనపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో 68వ రాష్ట్రస్థాయి అండర్-17 బాల బాలికల బీచ్ వాలీబాల్ పోటీలను డీఈవో యాదయ్యతో కలిసి ఎమ్మెల్యే టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి మంచి క్రీడాకారులను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌జీఎఫ్ పోటీలను నిర్వహిస్తోందన్నారు. పోటీల్లో ఉమ్మడి 10 పాత జిల్లాలోని 60మంది క్రీడాకారులు, 20మంది కోచ్‌లు, పీడీ, పీఈటీలు హాజరయ్యారు. పోటీల్లో రాణించిన క్రీడాకారులను ఎంపిక చేసి ఒడిశాలోని పూరీలో జరిగే పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరుపున ప్రాతినిధ్యం వహిస్తారని జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్‌చందు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పణిరాజా, తహసీల్దార్ సంధ్యరాణి, ఎంపీడీవోప్రసాద్, హెచ్ఎం మంత్రి రాజు, మాజీ జెడ్పీటీసీ గడ్డం నాగరాణిత్రిమూర్తి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

గర్మిళ్ల, (ఆంధ్రజ్యోతి): రెబ్బెనపల్లిలోని జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో శనివారం రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 17న బాల బాలికల వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. పాత పది జిల్లాల నుంచి 60 మంది క్రీడాకారులు, 20 మంది కోచ్‌లు, 20 మంది పీడీలు పాల్గొన్నారు. డీఈవో యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్‌చంద్, నాగరాణి, శ్రీనివాస్, కళ్యాణి, మురళీకృష్ణ, అశోక్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఫణిరాజా పాల్గొన్నారు.

యోగాపై అవగాహన



యోగాసనాలు వేస్తున్న ఆయుష్ వైద్యులు

కన్నెపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కన్నెపల్లి మండల కేంద్రంలోని ఆయుష్ యోగా కేంద్రంలో శనివారం యోగా గురువు రాజలింగు యోగాపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. యోగా కేంద్రంలో ఉదయం మహిళలకు, సాయంత్రం పురుషులకు యోగా నేర్పిస్తామన్నారు. అనంతరం శిక్షకులు చొక్కయ్య, రజితలు యోగా చేయించారు. ఆయుర్వేద వైద్యులు సంజయ్‌కుమార్, విశ్వ ప్రసాద్, నీరజ, శ్రీదేవి, మాజీ సర్పంచులు పుల్లూరి రాజయ్య, సంతోష్, రమేష్, వెంకటి, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దిగజారుడు రాజకీయాలు చేయవద్దు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

గర్మిళ్ల, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : దిగజారుడు కుల రాజకీయాలు చేయవద్దని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని నేతకాని భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. డిసెంబరు 1న జరిగే మాలల సింహగర్జన సభకు నేతకాని కులస్తులకు ఎలాంటి సంబంధం లేదని, మాలల మీటింగ్‌కు సంబంధించిన పోస్టర్‌లలో నేతకాని కులానికి చెందిన తన ఫొటో, పెద్దపల్లి మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత ఫొటోలను వాడడం సరైంది కాదన్నారు. మా అనుమతి లేకుండా ఫోటోలు వాడడం సరైంది కాదని, మాలల సింహగర్జన సభకు నేతకాని కులస్తులు హాజరుకావద్దని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్, నర్సయ్య, రాజేష్, ప్రకాష్, శ్రీనివాస్, అనూష, లక్ష్మీ, పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు


నస్పూర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. నస్పూర్ మున్సిపాలిటీలోని 11, 18, 19, 21 వార్డుల్లో శనివారం ఎమ్మెల్యే పర్యటించారు. స్థానికులు వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సీసీసీ కార్నర్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్, పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. వార్డుల్లో నెలకొన్న విద్యుత్ సమస్య, ఇళ్ళ పైనుంచి వెళ్ళిన 11 కేవి లైన్ తరలించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. సీసీసీ కార్నర్ వద్ద బస్‌షెల్టర్, పబ్లిక్ టాయిలెట్లను ఏర్పాటు చేస్తామన్నారు. అధికారులతో మాట్లాడి విద్యుత్ సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యే అన్నారు. డీఎంఎఫ్‌టీ నిధుల ద్వారా రోడ్లు, మురుగు కాలువలు ఏర్పాటు చేస్తామన్నారు. వార్డుల్లో విద్యుత్ సమస్య తలెత్తకుండా అధికారులు పరిష్కారించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ సురిమిల్ల వేణు, కమిషనర్ చిట్యాల సతీష్, కౌన్సిలర్ కోడూరి లహరి విజయ్, వార్డుల ఇన్‌చార్జీ ధర్ని మధు, విద్యుత్ శాఖ ఏడీఏ మోహన్ రెడ్డి, మున్సిపల్ ఏఈ మధు, నాయకులు సంపత్ రెడ్డి, గోపతి తిరుపతి పాల్గొన్నారు.

బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ సమావేశం

బెల్లంపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : బెల్లంపల్లి పట్టణంలో శనివారం బీజేపీ పట్టణ సంస్థాగత ఎన్నికల సమావేశం నిర్వహించారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొలిశెట్టి అశ్విన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రతీ పోలింగ్ బూత్‌లో వంద సభ్యత్వాలు పూర్తి చేసి క్రియాశీల సభ్యత్వం కలిగిన వారికి బూత్ ఎన్నికల ఫారం ఇస్తామన్నారు. ప్రతీ పోలింగ్ బూత్‌లో 11 మందితో కమిటీ వేయాలని తెలిపారు. పట్టణాధ్యక్షురాలు దార కళ్యాణి, నాయకులు సంతోష్‌కుమార్, శ్రీనివాస్, కమల, ఎరుకల నర్సింగ్, నవీన్, అరవింద్, కళావతి, స్వర్ణలత, సూర్య, రాకేష్ , షేక్‌బాబ, సత్యం, సందీప్‌కుమార్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఎయిడ్స్ మహమ్మారిని తరిమేద్దాం

- జిల్లాలో 1938 మంది వ్యాధిగ్రస్తులు




బెల్లంపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి):ఎయిడ్స్ మహమ్మారి బారిన పడకుండ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పిస్తున్నారు. అవగాహన లేక కొందరు ఎయిడ్స్ బారిన పడుతుండగా మరి కొందరు నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించుకుంటున్నారు. నేడు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆంధ్రజ్యోతి కథనం...

జిల్లాలో 1938 మంది హెచ్‌ఐవీ వ్యాధిగ్రస్తులు ఉన్నారు. వీరికి క్రమం తప్పకుండా మందులు పంపిణీ చేస్తున్నారు. ఈ యేడాది జిల్లాలో వైద్య శాఖ ఆధ్వర్యంలో ఇంటిగ్రేజ్ హెల్త్ క్యాంపులు 248 నిర్వహించారు. 19,973 మందికి హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించగా 70 మందికి పాజిటివ్ వచ్చింది. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతోపాటు గర్భిణీలకు హెచ్ఐవీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో హెచ్ఐవీ ఎక్కువగా ఉన్న 38 గ్రామాల్లో లింకు వర్కర్స్ స్కీం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ కళాశాలలో ఏఆర్‌టీ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. జిల్లాలోని ఎయిడ్స్ బాధితులకు జనవరి నుంచి అందుబాటులోకి వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

చిట్టి గుండె జర పదిలం

- గుండెపోటుకు గురవుతున్న చిన్నారులు
- 15 రోజుల వ్యవధిలో ఇద్దరు మృతి



చెన్నూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): వయసుతో సంబంధం లేకుండా గుండె పోటు వస్తోంది. గతంలో పెద్ద వయసు వారు గుండెపోటుకు గురయ్యేవారు... ఇటీవల చిన్నారులు సైతం గుండెపోటుకు గురై ప్రాణాలు విడుస్తున్నారు. జిల్లాలో పక్షం రోజుల వ్యవధిలో ఇద్దరు చిన్నారులు తల్లిదండ్రుల చేతుల్లో మృతి చెందడం కలచివేస్తోంది.

చెన్నూరు పట్టణం పద్మనగర్ కాలనీకి చెందిన నివృత్తి (12) అనే బాలిక ఆకస్మాత్తుగా స్పృహ తప్పి పడిపోవడంతో ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బాలిక గుండెపోటు కారణంగానే మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. గురువారం జన్నారం మండలం రోటిగూడ గ్రామంలో చిన్నారి సమన్విత (10) ఉదయం కాల కృత్యాలు తీర్చుకుంటుండగా ఒకేసారి కుప్ప కూలింది. గమనించిన తల్లిదండ్రులు ఆసుపత్రికి తరలించగా గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రోజురోజుకు గుండె పోటుతో మరణించే వారి సంఖ్య పెరుగుతోంది.

రోజు తీసుకునే ఆహారం, జీవన శైలి కారణంగా చిన్న వయస్సులోనే హార్ట్ ఎటాక్ బారిన పడుతున్నారు. చిన్న పిల్లలు గుండె పోటు బారిన పడడానికి కారణం స్థూలకాయంతో పాటు కొందరు పిల్లలకు పుట్టినప్పుడు గుండె సంబంధిత వ్యాధితో బాధపడు తుంటారు. దీంతో పిల్లలు గుండెపోటుకు గురవుతున్నారని వైద్యులు పేర్కొంటున్నారు. పిల్లలు ఆటలకు స్వస్తిచెప్పి వీడియోగేమ్స్, మొబైల్‌తోనే గడుపుతున్నారు. ఇది కూడా పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అయితే పిల్లలు నడిచేటప్పుడు అలసిపోవడం, పెదవుల వద్ద నీలి రంగు మచ్చలు, శ్వాసలో తేడా గమనించినట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

పిల్లల్లో గుర్తించిన కొన్ని గుండె సంబంధిత సమస్యలు

పుట్టుకతో వచ్చే హార్ట్ డిఫెక్ట్ లేదా సీహెచ్‌డీ అనేది పిల్లల గుండె నిర్మాణంలో వచ్చే సమస్య. ఈ లోపాలు కొన్ని సాధారణమైనవిగా ఉంటాయి. మరికొన్ని చాలా క్లిష్టంగా ఉంటాయి. దీంతో అనేక సంవత్సరాలపాటు వైద్యం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ సీహెచ్‌డీలు తేలికపాటి గుండెలో చిన్న రంధ్రం వంటివి. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రీవెన్షన్ ప్రకారం గుండె లోపంతో పుట్టిన నలుగురు పిల్లల్లో ఒకరు సీహెచ్‌డీని కలిగి ఉంటారు. వీరికి పుట్టిన మొదటి సంవత్సరంలోపే చికిత్స చేయించాలి.

రుమాటిక్ గుండె జబ్బు

రుమాటిక్ గుండె జబ్బు జ్వరం వల్ల గుండె కవాటాలు శాశ్వతంగా దెబ్బతినే పరిస్థితి. దీనికి చికిత్స తీసుకోకుండా వదిలేస్తే స్ట్రెప్టోకోకల్ ఇన్‌ఫెక్షన్ వస్తుంది. ఇది అన్ని ఇన్‌ఫ్లమేటరీ పరిస్థితులకు దారి తీస్తుంది. దీంతో ప్రాణాలకే ప్రమాదం ఏర్పడవచ్చు.

గుండె కండరాల వాపు

దీనిని వైరల్ మెమోకార్డిటిస్ అని పిలుస్తారు. ఇది అన్ని రకాల వైరల్ ఇన్‌ఫెక్షన్‌ల వల్ల వస్తుంది. దీని వల్ల గుండె కండరాలకు వాపు వస్తుంది. ఫలితంగా గుండె కొట్టుకోవడానికి అంతరాయం ఏర్పడుతుంది. పిల్లల్లో ఆకస్మిక కార్డియాక్ అరెస్టు కారణాల్లో ఇది ఒకటి.

కవాసకి వ్యాధి

పిల్లల్లో గుండె సమస్యలు రావడానికి కవాసకి వ్యాధి ప్రధాన కారణం. ఈ వ్యాధి శరీరంలోని ధమనుల గోడల్లో మంటను కలిగిస్తుంది. అలాగే గుండె కండరాలకు రక్తాన్ని సరఫరా చేసే కరోనరి ధనులను దెబ్బతీస్తుంది. ఫలితంగా కరోనరీ ఆర్టరీ అనురిజం ఏర్పడుతుంది.



గుండెపోటుతో మృతిచెందిన నివృత్తి, సమన్విత (ఫైల్)

గుండెపోటు నివారణకు చిట్కాలు

సత్యనారాయణ, పిల్లల వైద్య నిపుణులు, చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్



పిల్లల్లో ఆరోగ్యకరమైన జీవక్రియను పెంపొందించడానికి రోజు తగినంత శ్రమ ఉండేలా చూసుకోవాలి. అది వారు ఆరోగ్యంగా ఉండడానికి ఉపయోగపడుతుంది. పిల్లల ఎదుగుదలకు ఆరోగ్యకరమైన ఆహారం ప్రధానమైనది. ప్రోటీన్‌లు, ఫైబర్‌లు, ఖనిజాలు సరైన మోతాదులో తీసుకోవాలి. పోషకాహార లోపం ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయ పడుతుంది. పిల్లలు రోజు తగినంత నీరు తాగేలా చూసుకోవాలి. తగిన మొత్తంలో నీరు తీసుకోక పోవడం వల్ల శరీరంలో ఉన్న హానికరమైన టాక్సిన్స్ బయటకు వెళ్లి పోతాయి. మూత్ర పిండాలు, కాలేయం మొదలైన వాటి పనితీరు మెరుగుపడుతుంది. రోగ నిరోధక వ్యవస్థ పిల్లల్లో బలపడేలా ఆహారమివ్వాలి.



కలెక్టరేట్‌లో వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న డెటా ఎంట్రీ ఆపరేటర్లు

కొనసాగుతున్న సర్వే ఆన్‌లైన్ నమోదు

- జిల్లాలో 99.89శాతం సర్వే పూర్తి
- గ్రామీణ ప్రాంతాల్లో వందశాతం పూర్తి

ఆసిఫాబాద్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే జిల్లాలో చివరి దశకు చేరింది. జిల్లా వ్యాప్తంగా 99.89శాతం సర్వే పూర్తి కాగా, సర్వే నిర్వహించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను చేపడుతున్నారు. ఇందులో కోసం జిల్లా అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. జిల్లాలోని 15మండలాలలో 1780బ్లాక్‌లుగా విభజించి 16,1830 కుటుంబాలను గుర్తించారు. సర్వే నిర్వహించేదుకు జిల్లా వ్యాప్తంగా 1292మంది ఎన్యూమరేటర్లు, 153 మంది సూపర్‌వైజర్లలను నియమించారు.

● మొత్తం 1,61,830 కుటుంబాల గుర్తింపు..

జిల్లాలోని 15మండలాల్లో 335 గ్రామపంచాయతీలు, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాల్టీలున్నాయి. జిల్లాలో మొత్తం 1,61,830కుటుంబాలను ఎన్యూమరేటర్లు గుర్తించారు. సమగ్ర కుటుంబ సర్వే కోసం ఎన్యూమరేటర్లు మొదట గతనెల 6నుంచి 8వరకు ఇంటింటికి వెళ్లి సమగ్ర కుటుంబ సర్వే స్టిక్కర్లను అంటించారు. 9వ తేదీ నుంచి గుర్తించిన కుటుంబాల నుంచి సభ్యుల వారి ఆర్థిక సామాజిక స్థితిగతులను సేకరించారు. సర్వేచేసే సమయంలో కొన్ని కుటుంబాల్లో వివాహం అయిన వారు ఉండటంతో వారిని ప్రత్యేక కుటుంబంగా పరిగణించి వివరాలు సేకరించారు. ఇప్పటివరకు 1,61,654 కుటుంబాల వివరాలను సేకరించటంతో 99.89శాతం సర్వే పూర్తి అయింది. ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్, తిర్యాణి, రెబ్బెన, కెరమెరి, వాంకిడి, సిర్పూర్-టి, కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట, దహెగాం మండలాలలో సమగ్ర కుటుంబ సర్వే వంద శాతం పూర్తికాగా, కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ మున్సిపాల్టీలతోపాటు కాగజ్‌నగర్ మండలంలో సర్వే తుది దశకు చేరుకుంది.

● ఆన్‌లైన్‌లో నమోదు..

సర్వేలో సేకరించిన వివరాలను ప్రత్యేక వెబ్‌సైట్‌లో నమోదు ప్రక్రియను వేగవంతం చేశారు. 1000 కుటుంబాలకు 4డెటా ఎంట్రీ ఆపరేటర్లను కేటాయించారు. జిల్లాలో 500మంది ఆపటరేటర్లను ఏర్పాటు చేసి ప్రతి మండలకేంద్రంలోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాలతోపాటు మున్సిపాల్టీలో నియమించారు. అలాగే జిల్లాకేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయంలో డాటాఎంట్రీ నమోదును చేపడుతున్నారు. ఆన్‌లైన్ నమోదులో ఎలాంటి తప్పులు పొరపాట్లకు తావులేకుండా అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 20వేల కుటుంబాల వివరాలు నమోదు చేసినట్టు అధికారులు ప్రకటించారు.

ప్రజాపాలన ప్రజావిజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి: కలెక్టర్

ఆసిఫాబాద్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన ప్రజావిజయోత్సవాల్లో భాగంగా జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను అధికారులు విజయవంతం చేయాలని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. నేటినుంచి విజయోత్సవాలలో భాగంగా జిల్లాలో 739పాఠశాలల్లో మండల విద్యాధికారుల ద్వారా వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అమ్మఆదర్శ పాఠశాలల పథకంద్వారా జిల్లాలో 739పాఠశాలలకు గాను 436పాఠశాలలో రూ.17.74 కోట్లనిధులతో పనులు చేపట్టి 90శాతం పూర్తిచేశామన్నారు. కేజీబీవీలలో ఒప్పందపద్ధతిలో 58ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. డీఎస్సీ ద్వారా కేజీబీవీలలో పనిచేస్తున్న వారు రెగ్యులర్ ఉపాధ్యాయులుగా ఎంపికైనందున ఏర్పడ్డ ఖాళీలతో పాటు క్యారీ ఫార్వర్డ్ ఖాళీలు త్వరలో నోటిఫికేషన్ ద్వారా భర్తచేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

జిల్లాలో 30పోలీసు యాక్టు అమలు

ఆసిఫాబాద్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ప్రశాంతావాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి డిసెంబరు1నుంచి 31వరకు జిల్లాఅంతటా 30పోలీసుయాక్టు అమలులో ఉంటుందని ఎస్పీ డీవీశ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 30పోలీసుయాక్టు అమలులో ఉన్నందున ముందస్తు అనుమతులు లేకుండా ఎలాంటి ఊరేగింపులు, ధర్నా, బహిరంగసభలు తదితర ప్రజలు గుమికూడే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదన్నారు. ప్రజాజనజీవనానికి ఇబ్బంది, చిరాకు కలిగించేం దుకు దారితీసే ఇబ్బందకర కార్యక్రమాలు పూర్తిగా నిషేధం అన్నారు. లౌడ్‌స్పీకర్లు, డీజేలు వంటివి నిషేదమని తెలిపారు.

విదేశీ విద్యాపథకం కోసం దరఖాస్తుల స్వీకరణ

ఆసిఫాబాద్, నవంబరు 30: విద్యాసంవత్సరం(2024-25)కి గాను మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో విదేశాలలో ఉన్నతవిద్య అభ్యసించాలనుకునే అర్హతగల మైనార్టీ విద్యార్థులు(ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్శీలు) ముఖ్యమంత్రి విదేశీవిద్యా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్‌సైట్‌లో ఈనెల31లోగా దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న పత్రాలను జనవరి 20 లోగా అందజేయాలన్నారు.

పోలీసులు ప్రజాసేవకు అంకితం కావాలి: ఎస్పీ



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

ఆసిఫాబాద్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగాలని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల పోలీసుశాఖకు ఎంపికైన 151మంది కానిస్టేబుళ్లు శిక్షణ పూర్తిచేసుకుని రాగా వారితో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసుశాఖలో ఉద్యోగం అంటేనే ఎన్నో సవాళ్లతో కూడుకున్నది అన్నారు. శారీరకంగా, మానసికంగా ధ్రుడంగా ఉన్నప్పుడే ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనగలం అన్నారు. కానిస్టేబుళ్లు అంకితభావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్ర స్థాయిలో అమలుచేయాలని కోరారు. పోలీసుప్రతిష్టను పెంచడానికి కృషిచేయాలన్నారు. అనంతరం సివిల్ కానిస్టేబుల్‌లకు తాత్కాలికపోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎస్పీ ఆర్ ప్రభాకర్‌రావు, డీఎస్పీలు కరుణాకర్, రామానుజం, ఖాజామోహినుద్దీన్,ఎస్‌బీ సీఐ రాణాప్రతాప్, ఆర్‌ఐ పెద్దయ్య, ఏవో శ్రీనివాస్, సూపరిటెండెంట్‌లు, ఆర్‌ఎస్సైలు, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి కృషిచేయాలి..

పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషిచేయాలని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. శనివారం నెలవారీ నేరసమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పలుకేసుల గురించి ఉన్నతాధికారులను అడిగితెలుసుకుని వాటిని వీలైనంత తొందరగా పరిష్కరించాలన్నారు. ప్రతికేసులో క్వాలిటీఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగాచేసి బాధితులకు న్యాయం చేకూర్చాలన్నారు. విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా హాట్‌స్పాట్స్‌ను గుర్తించి గంజాయిని రవాణాచేసే వ్యక్తులతోపాటు సేవించేవారిపై కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్‌నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ఏఎస్పీ ఆర్ ప్రభాకర్‌రావు, డీఎస్పీలు కరుణాకర్, రామానుజం, ఖాజామోహినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

కేస్లాపూర్ ఆంజనేయస్వామి ఆలయంలో కలెక్టర్ పూజలు



పూజలు నిర్వహిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే దంపతులు



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే, నాయకులు

ఆసిఫాబాద్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ వీరాంజనేయస్వామి ఆలయంలో శనివారం కలెక్టర్ వెంకటేష్ దోత్రే కుటుంబ సమేతంగా ప్రత్యేక అభిషేకపూజలు నిర్వహించారు. కలెక్టర్ జన్మదినం పురస్కరించుకుని అర్చకులు శిరీష్‌శర్మ, నరేష్ శర్మ, శేఖర్‌శర్మ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అర్చనచేసి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయకమిటీ ఆధ్వ ర్యంలో కలెక్టర్ దంపతులను శాలువాతో, వస్త్రాలు, ఆంజనేయస్వామి చిత్రపటంతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వెంకన్న, వివేక్, రమేష్, శ్రీనివాస్, మధు, వెంకన్న, నారాయణమూర్తి, సుధాకర్, నర్సింహామూర్తి, హరి, కృపాల్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే..

కలెక్టర్ వెంకటేష్ దోత్రే జన్మదినంను పురస్కరించుకుని శనివారం ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బీజేపీసీనియర్ నాయకుడు అరిగెలనాగేశ్వర్‌రావు, డీపీఆర్వో సంపత్‌కుమార్, కాంగ్రెస్‌నాయకుడు రావిశ్రీనివాస్, జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపుకలెక్టర్ దీపక్ తివారి, పీఏసీఎస్‌చైర్మన్ అలీబీన్ అహ్మద్, రవి పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

● సిర్పూర్(టి) న్యాయాధికారి అజయ్



సిర్పూర్(టి) వసతిగృహంలో వంటలను రుచి చూస్తున్న న్యాయాధికారి అజయ్

సిర్పూర్(టి), నవంబరు 30(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని సిర్పూర్(టి) న్యాయాధికారి అజయ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ప్రభుత్వ సాంఘికసంక్షేమ గురుకుల పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు, తదితరచట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం వసతి గృహంలో వంటగది, కూరగాయలు, నిత్యావసర సరుకులు, భోజనం, డార్మెట్రీ, మరుగుదొడ్లను పరిశీలించారు. ఆయనవెంట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిశోర్‌కుమార్, లోక్‌అదాలత్ సభ్యుడు గణపతి, న్యాయ వాదులు అబ్దుల్‌మతీన్, సిబ్బంది ఉన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

సిర్పూర్(టి), నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్‌లో సిర్పూర్(టి) సివిల్‌కోర్టుజడ్జి అజయ్ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రతివిద్యార్థి తమ న్యాయమైన హక్కులగురించి తెలుసుకోవాలన్నారు. న్యాయవిజ్ఞానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కోర్టులో జరిగే న్యాయసేవల గురించి వివరించారు. కార్యక్రమంలో బార్‌కౌన్సిల్ అధ్యక్షుడు కిశోర్, గణపతి, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో కురిసిన వర్షం

ఆసిఫాబాద్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పట్టణాల్లో శనివారం రాత్రి వర్షం కురిసింది. ఉదయం, సాయంత్రం వేళల్లో చలితీవ్రత అధికంగా ఉంది. శనివారం రాత్రి కురిసిన వర్షంతో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఈ వర్షం పత్తిపంటకు తీవ్రనష్టం కలిగిస్తుందని రైతులు తెలిపారు.

గ్రామాల్లో భయం.. భయం..

● తేరుకునే లోపు దాడి చేస్తున్న పులి ● వరుస దాడులతో భయం గుప్పిట్లో ప్రజలు

● మహారాష్ట్ర నుంచి వచ్చిన పులిగానే గుర్తింపు

కాగజ్‌నగర్/సిర్పూర్(టి), నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మండలం నజ్రుల్ నగర్‌లో లక్ష్మి(22)పై దాడి చేసిన 24గంటలు గడవక ముందే పులి సిర్పూర్(టి) మండలంలో పత్తి ఏరుతున్న రైతు రౌతు సురేష్‌పై దాడి చేసి గాయపరిచింది. నజ్రుల్‌నగర్‌లో పులి లక్ష్మిపై దాడిచేసిన ప్రాంతానికి ప్రస్తుతం దాడి జరగిన ప్రాంతానికి దాదాపు 22కిలోమీటర్ల దూరం ఉంటుంది. సురేష్‌పై పులి దాడి చేయగానే పక్కనే ఉన్న అతని భార్య, రైతులు అరవడంతో అతన్ని వదిలిపెట్టి పక్కనే ఉన్న పొలాల్లోకి పారిపోయింది. వరుససంఘటనలతో గ్రామస్థులు, రైతులు భీతిల్లుతున్నారు. శుక్రవారమే పులి తిరుగుతున్న గ్రామాల్లో తహసీల్దార్ కిరణ్ 144సెక్షన్ అమలు చేశారు. శనివారం ఉదయం నుంచి పులి సంచరిస్తున్న ప్రాంతాలను గమనించి అటవీశాఖ అధికారులు డ్రోన్‌ల ద్వారా పరిశీలించారు. ఒక వైపు గాలిస్తుండగానే పులి దాడిచేయటం అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. పులి మహారాష్ట్ర నుంచి సిర్పూరు(టి), వేంపల్లి ప్రాంతానికి మీదుగా నజ్రుల్‌నగర్ క్యాంపులోకి వచ్చినట్టు అధికారులు అనుమానిస్తున్నారు. కాగా పులి సంతానోత్పత్తి కోసం ఆడపులి కోసం వస్తున్నట్టు అటవీశాఖ అధికారులు పేర్కొంటున్నారు. మహారాష్ట్ర నుంచి వచ్చిన పులిగానే అధికారులు నిర్ధారించినట్టు సమాచారం. సిర్పూరు(టి) మీదుగా మహారాష్ట్రలోని మాకోడికి వెళ్లినట్టు సమాచారం. ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారులు ఇంకా ధ్రువీకరించాల్సి ఉంది.



పులి దాడిలో గాయ పడ్డ రౌతు సురేష్



డ్రోన్స్ ద్వారా పులి కోసం అన్వేషిస్తున్న సిబ్బంది

అడవులను సంరక్షించడం అందరి బాధ్యత

కెరమెరి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): అడవులను సంరక్షించడం అందరి బాధ్యత అని సెక్షన్ అధికారి మల్లయ్య అన్నారు. శనివారం ధనోర సెక్షన్ పరిధిలోని దనోర, శివగూడ, సుర్దాపూర్ గ్రామాల్లో బీట్ అధికారి స్వప్నతో కలిసి ప్రజలకు అడవుల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్వోఆర్ పట్టాలు ఉన్నంత వరకు మాత్రమే భూమిసాగు చేయాలని, ఎక్కువ సాగుచేస్తే పీడీ కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో అనిమల్ ట్రాకర్ దేవ్‌రావు, గ్రామస్తులు రాము, రాజు, మారుతి తదితరులు పాల్గొన్నారు.

నష్ట పరిహారం అందజేత

వాంకిడి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): వాంకిడి మండలం దాబా గ్రామ సమీపంలో ఇటీవల పులిదాడిలో గాయపడిన ఆవు శుక్రవారం మృతిచెందింది. మృతిచెందిన ఆవు యజమాని బాపురావుకు శనివారం రూ.3వేల నష్టపరిహారం అందించినట్లు అటవీఅధికారులు నాగేందర్, లక్ష్మి తెలిపారు.

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

● సీనియర్ సివిల్ జడ్జి యువరాజ



ఖైదీలతో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి యువరాజ

ఆసిఫాబాద్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి యువరాజ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని ప్రత్యేకసబ్‌జైలును జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ అనంతలక్ష్మితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలకు అందుతున్న సౌకర్యాలపై వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఆర్థికస్థోమత లేని నిరుపేద ఖైదీలకు జిల్లా న్యాయసేవాసంస్థ ద్వారా ఉచిత న్యాయసేవలను పొందవచ్చన్నారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ ప్రేంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమం పరిశీలన..

రెబ్బెన: రెబ్బెన గోలేటిలో ఉన్న వృద్ధాశ్రమాన్ని శనివారం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కె యువరాజ పరిశీలించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులను సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వాహకులతో మాట్లాడారు. వృద్ధులకు సమస్యలు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ అనంత లక్ష్మి, నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.



రెబ్బెనలో వృద్ధాశ్రమాన్ని పరిశీలిస్తున్న జడ్జి యువరాజ

తిర్యాణిలో ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన దీక్ష



నిరసన దీక్షలో కూర్చున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

తిర్యాణి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా కాంట్రాక్టు(ఎస్ఎస్ఏ) ఉద్యోగులు తమను రెగ్యులర్ చేయాలనే డిమాండ్‌తో శనివారం తిర్యాణి ఎమ్మార్సీ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ సంఘం మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజ్‌కుమార్, రాజేష్ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నిరసన దీక్ష చేపడుతున్నామన్నారు. వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆసంఘం నాయకులు పుష్పలత, స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధితుడిని పరామర్శించిన పులుల సంరక్షణ అధికారి

సిర్పూరు(టి), నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పులి దాడిలో గాయపడిన సురేష్ మంచిర్యాలలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, శనివారం పులుల సంరక్షణ అధికారి శాంతారాం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పులిదాడి చేయటం చాలా బాధాకరమన్నారు. బాధితులను అన్నివిధాల ఆదుకుంటామన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

లేగదూడపై దాడి చేసిన పులి

సిర్పూరు(టి), నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇటిక్యాల్‌పహాడ్ గ్రామంలో పులి శనివారం సాయంత్రం ఏడుగంటలకు ఓలేగదూడపై దాడి చేసింది. ఈ దాడిలో లేగదూడకు స్వల్పగాయాలైనట్టు ఎఫ్ఆర్వో ఇక్బాల్‌హుస్సేన్ తెలిపారు. లేగకు పశువుల డాక్టర్‌తో చికిత్స చేయించామన్నారు.

ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసిన అధికారులు



చింతలమానేపల్లిలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహసీల్దార్ మునావర్ షరీఫ్

బెజ్జూరు/చింతలమానేపల్లి/కెరమెరి/కౌటాల, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థులకు మెనూప్రకారం భోజనం వడ్డించాలని బెజ్జూరు, కౌటాల, కెరమెరి ఎంపీడీవోలు గౌరిశంకర్, ప్రసాద్, అంజద్‌పాషా చింతలమానేపల్లి తహసీల్దార్ మునావర్‌షరీఫ్ అన్నారు. శనివారం ఆయా మండలకేంద్రాల్లోని కేజీబీవీ, గిరిజనఆశ్రమపాఠశాలలను వారు తనిఖీచేశారు. ఈ సందర్భంగా వంటగదులు, స్టోర్‌రూంలు పరిశీలించారు. పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులకు భోజనం వడ్డించాలన్నారు. మెనూపాటించని వారిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.జ్వరంతో ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

బెజ్జూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సలుగుపల్లి ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థులు అభినయ్ కుమార్, డి సంజీవ్ రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక అయ్యారు. ఈ మేరకు శనివారం కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎమ్మెలే చేతుల మీదుగా వారు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్, రవీంద్రనాథ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లు నిలిపివేత

ఆసిఫాబాద్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని జిన్నింగ్ మిల్లల్లో పత్తి నిలువలు, పత్తి గింజల నిలువలు ఎక్కువ అయినందున డిసెంబరు 2వరకు పత్తి కొనుగోళ్లు నిలిపి వేస్తున్నట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్‌అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు గమనించి సహకరించాలన్నారు. 3వతేదీ నుంచి యథావిధిగా కొనుగోళ్లు జరుగుతాయన్నారు.